ములుగు : నల్లగొండ బహిరంగ సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

గజ్వేల్ : ప్రత్యేక బస్సులో నల్లగొండకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల : నల్లగొండ బహిరంగ సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

గజ్వేల్ అర్బన్ : నల్లగొండ సభకు తరలివెళ్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నవాజ్‌మీరా తదితరులు

చేర్యాల : నల్లగొండకు తరలివెళ్తున్న మద్దూరు, ధూళిమిట్ట నాయకులు

కదిలిన గులాబీ దండు

- నల్లగొండ సభకు భారీగా తరలివెళ్లిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు
- గులాబీ శ్రేణుల్లో జోష్ నింపిన సభ

గులాబీ దండు కదిలింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నేతృత్వంలో నల్లగొండ జిల్లా కేంద్రం లో మంగళవారం ని ర్వహించిన భారీ బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుంచి ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు, బీఆర్ఎస్ నాయ కులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ప్రైవేట్ బస్సులు, సొంత వాహనాల్లో పెద్ద ఎత్తున తరలివెళ్లగా.. కేసీఆర్ ప్రసంగం పార్టీ క్యాడర్‌లో జోష్ నింపింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణలో భూగర్భ జలాలు పెరిగి పంటల దిగుబడి రెట్టింపు అయ్యిందన్నారు. రైతుల భూములకు అధిక ధరలు పలుకుతున్నాయని, పదేండ్ల కేసీఆర్ పాలనలో రైతులు రాజులు అయ్యారని, కాంగ్రెస్ సర్కారు ఎన్నికుట్రలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు.

-సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, ఫిబ్రవరి 13

సిద్దిపేట రూరల్ : నల్లగొండ సభకు తరలివెళ్తున్న రాఘవాపూర్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

సిద్దిపేట అర్బన్ : బహిరంగ సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట అర్బన్ : సిద్దిపేట క్యాంప్ ఆఫీస్ నుంచి సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

నల్లగొండకు సభకు తరలివెళ్తున్న కొమురవెల్లి నాయకులు

దుబ్బాక : నల్లగొండ సభకు తరలివెళుతున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

కొండపాక : నల్లగొండ సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

'మల్లన్న' నాలుగో వారం ఆదాయం రూ.56,12,921

మల్లన్నను దర్శించుకున్న ఐఆర్ఎస్ అధికారి

చేర్యాల, ఫిబ్రవరి 13 : కొమురవెల్లి మల్లి కార్జునస్వామి నాలుగో ఆదివారం సందర్భం గా రూ.56,12,921 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ఎ.బాలాజీ, పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి తెలి పారు. మంగళవారం వారు విలేకరులతో మా ట్లాడారు. అర్జిత సేవలు, గదులు, దర్శనాలు, ప్రసాదాల విక్రయం తదితర వాటి ద్వారా శనివారం రూ.4,32,331, ఆదివారం రూ. 44,99,038, సోమవారం రూ.6,81,552 ఆదాయం వచ్చిందన్నారు. గత సంవత్సరం నాలుగో వారానికి రూ.48,49, 479 ఆదా యం స్వామి వారి ఖజానాకు సమకూరినట్లు తెలిపారు.గత సంవత్సరంతో పోల్చితే ఈసారి రూ.7,63,442 అదనంగా ఆదాయం వచ్చిం దన్నారు. ఏఈవోలు గంగా శ్రీనివాస్, బుద్ధి శ్రీనివాస్, సూపరింటెండెంట్ నీల శేఖర్, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుడి మల్లికా ర్జున్,కమిటీ సభ్యులు, అర్చకులు, ఒగ్గు పూజారులు ఉన్నారు.

'మల్లన్న'ను దర్శించుకున్న ఐఆర్ఎస్ అధికారి..

చేర్యాల, ఫిబ్రవరి 13 : కొమురవెల్లి మల్లి కార్జునస్వామిని ఇండియన్ రైల్వే సర్వీస్ అధి కారి నీలిమ(సౌత్ సెంట్రల్ రైల్వే డివిజన్) మంగళవారం దర్శించుకున్నారు.ఈ సంద ర్భంగా ఆలయంలో స్వామివారిని ఆమె దర్శించుకుని పూజలు చేశారు.కార్యక్రమంలో ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్పా టకం లక్ష్మారెడ్డి, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుడి మల్లికార్జున్, కమిటీ సభ్యుడు లింగంపల్లి శ్రీనివాస్, ఆలయ సూపరింటెం డెంట్ నీల శేఖర్ పాల్గొన్నారు.

సాంద్రానంద ఆశ్రమంలో కొనసాగుతున్న పూజలు

కొమురవెల్లి, ఫిబ్రవరి 13 : మండలం లోని మర్రిముచ్చాల గురు సాంద్రానంద ఆశ్ర మంలో పూజలు కొనసాగుతున్నాయి. మంగ శవారం ఆశ్రమ నిర్వాహకులు గౌరిభట్ల శ్రీనా థశర్మ, బ్రహ్మశ్రీ శేషశర్మ వైదిక నిర్వహణలో గణపతి పూజ, ద్వారతోరణపూజ, స్థాపిత దేవతాయజనము, చతురాయతన యజనస హిత శ్రీరుద్రయజ్ఞం, శతరుద్రీయ హవనం, దశమహావిద్యాహవనం, చండీహవనం నిర్వ హించారు. సాయంత్రం పల్లకీసేవ, దీక్షా హోమం, పూజ, రాజోపచారపూజ, తీర్థప్ర సాద వితరణ నిర్వహించారు.

సాంద్రానంద ఆశ్రమంలో పూజలు చేస్తున్న వేదపండితులు

టీకాలు వేయించాలి

జగదేవ్‌పూర్, ఫిబ్రవరి13: సన్న జీవా లకు టీకాలు వేయించాలని పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ రమేశ్ బాబు అన్నారు. మంగ శవారం మండలంలోని నబీనగర్‌లో మం డల పశువైద్యాధికారి శ్వేతతో కలిసి ఆయన జీవాలకు షిప్ ఫాక్స్(తల్లి వ్యాధి) నివారణ టీకాలు వేశారు. నట్టలు నివారణ కోసం టీకాలు వేస్తున్నామని, ఈకార్యక్రమం ఈనెల 24వతేదీ వరకు కొనసాగుతుంద న్నారు. మండలంలోని ఆయా గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూ చించారు. కార్యక్రమంలో వీఏ శ్రీనివాస్, ఓఎస్ హరిప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

గజ్వేల్ ఏసీపీగా బాలాజీ

గజ్వేల్, ఫిబ్రవరి 13: గజ్వేల్ ఏసీపీగా బాలాజీ నియమితులయ్యారు. ప్రస్తుతం ఇక్కడ పని చేసిన ఎం.రమేశ్ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో బాలాజీ వచ్చారు. గతం లో ఇన్‌చార్జి ఏసీపీగా బాలాజీ ఇక్కడ పని చేశారు. త్వరలోనే గజ్వేల్ ఏసీపీగా బాధ్య తలు స్వీకరించనున్నారు. డివిజన్ పరిధిలో ఇటీవల సీఐలు, ఎస్సైలు బదిలీపై వెళ్లారు.

కిట్స్ అందుకున్న అథ్లెటిక్స్ క్రీడాకారులు

కిట్స్ అందజేత

సిద్దిపేట కమాన్, ఫిబ్రవరి 13 : గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో ఈ నెల 16 నుంచి 19 వరకు జరిగే జాతీయ అంతర్ జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీ ల్లో పాల్గొనే జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారులకు దాతలు గ్యాదరి పరమేశ్వర్, మెరీడియన్ విద్యాసంస్థల సహకారంతో క్రీడాదుస్తులు, కిట్స్‌ను జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి నాగేందర్, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి రామే శ్వర్‌రెడ్డి, టీజీ పెటా జిల్లా అధ్యక్షుడు అశోక్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా అథ్లె టిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట స్వామిగౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు కనకారెడ్డి, వెంకట్‌రెడ్డి, కరుణరెడ్డి, నరేశ్, శౌర్య, శిక్షకులు పాల్గొన్నారు.

అందరూ సమన్వయంతో పనిచేయాలి

- అధికారుల తీరు మార్చుకోవాలి
- ఎంపీపీ లక్ష్మీబీలూనాయక్

అక్కన్నపేట, ఫిబ్రవరి 13: అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రత్యేకాధికారులు అం దరూ సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ మాలోతు లక్ష్మీబీలూనాయక్ అన్నారు. మంగ శవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సంద ర్భంగా ప్రభుత్వ శాఖల వారీగా నివేదికలను ఆయా శాఖల అధికారులు చదివి వినిపిం చారు. దీంతో ఎంపీటీసీలు పలు శాఖల అధి కారుల పనితీరుపై మండిపడ్డారు. అక్కన్నపేట ఎంపీటీసీ పెసరు సాంబరాజు వేసవి నేపథ్యం లో రైతులకు నాణ్యమైన కరెంట్‌తో పాటు గృహ అవసరాలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వాలని కోరారు. కరెంట్ కోతలు విధిస్తే రైతుల పక్షాన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామన్నారు. అక్కన్నపేట ప్రభుత్వ దవాఖానలో పని చేసే వైద్యసిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. మండల వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో జరిగే అధికారిక కార్యక్రమాలకు ఎంపీటీసీ లను ఆహ్వానించకపోవడం శోచనీయమ న్నారు. గ్రామ పంచాయతీల్లో బాధ్యతలు చేప ట్టిన ప్రత్యేకాధికారులు అభివృద్ధి పనులకు సహకరించాలన్నారు. అనంతరం హుస్నా బాద్ నుంచి ధర్మారం, చేర్యాల, కొమురవెల్లి మీదుగా జేబీఎస్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని, అక్కన్నపేట నుంచి గట్లమ ల్యాల, ధర్మారం నుంచి పందిల్ల స్టేజీ వరకు పీఆర్ రోడ్డును ఆర్‌అండ్‌బీలోకి మార్చాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. సమావేశంలో తహ సీల్దార్ సంజీవ్‌కుమార్, ఇన్‌చార్జి ఎంపీడీవో శంకరయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రుహీనాత స్కీన్, విద్యుత్, పీఆర్ ఏఈ హరీశ్‌రెడ్డి, స్నేహ, మానిక, ఏవో నాగరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మి

రైల్వేస్టేషన్ నిర్మాణం చేసే ప్రదేశాన్ని పరిశీలిస్తున్న రైల్వే ఎస్పీ, ఏసీపీ

రైల్వేస్టేషన్ స్థలం పరిశీలన

చేర్యాల, ఫిబ్రవరి 13 : కొమురవెల్లి మల్లి కార్జునస్వామి క్షేత్రానికి సమీపంలో నిర్మిం చే రైల్వే స్టేషన్ స్థలాన్ని మంగళవారం రైల్వే ఎస్పీ అనూప్‌కుమార్‌శుక్లా పరిశీలించారు. రైల్వే స్టేషన్ నిర్మాణ పనులకు ఈ నెల 15న భూమిపూజ నిర్వహించేందుకు కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డితో పాటు మధ్యప్రదేశ్ సీఎం మోహన్‌యాదవ్ హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో రైల్వే పోలీసులు, స్థానిక పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. భూమి పూజ చేసే ప్రదేశంతో పాటు పార్కింగ్ స్థలాన్ని పోలీస్ అధికా రులు పరిశీలించారు. స్థలాన్ని పరిశీలించిన వారిలో హుస్నాబాద్ ఏసీసీ వాసాల సతీశ్ కుమార్, చేర్యాల సీఐ శ్రీను, కొమురవెల్లి ఎస్సై నాగరాజు ఉన్నారు.

వినూత్నంగా అవగాహన

గజ్వేల్ అర్బన్, ఫిబ్రవరి 13: వాహనదా రుల చేతికి గులాబీ అందించి రోడ్డు ప్రమా దాలపై గజ్వేల్‌లో మోటర్ వెహికల్ ఇన్‌స్పె క్టర్ కవిత వినూత్నంగా అవగాహన కల్పిం చారు. గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద మంగళవారం వాహనాల్లో ప్రయాణిస్తున్న వారికి ఆపి సీటు బెల్ట్ పెట్టుకోవాలని, మద్యం తాగి వాహనాలు నడుపరాదని సూ చించారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆమె పేర్కొన్నారు.

సీసీ కెమెరాలతో రక్షణ

గజ్వేల్, ఫిబ్రవరి 13: గ్రామాల్లోని ప్రతి గల్లీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే రక్షణగా ఉంటుందని సీఐ సైదా అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రిమ్మన గూడలో 'నేనుసైతం'లో భాగంగా సీసీ కెమె రాలను ఏర్పాటు చేయగా వాటిని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. గ్రామానికి సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయన్నారు. 24గంటల పాటు ప్రజలకు రక్షణగా నిలుస్తాయన్నారు.

ప్రభుత్వ పథకాల అమలు బాగుంది

కలెక్టర్‌ను కలిసిన సెక్టోరియల్ లెవెల్-డి అధికారుల బృందం

సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 13 : జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు బాగుందని కేంద్ర ప్రభుత్వ సెక్టోరియల్ లెవె ల్-డి అధికారులు కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌కు తెలిపారు. 15 మంది ఉద్యోగుల బృందం జిల్లాలో పర్యటన ముగించుకొని మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిశారు. డా. మర్రి చెన్నారెడ్డి మానవ వన రుల అభివృద్ధి సంస్థ హైదరాబాద్‌కు శిక్షణ నిమిత్తం వచ్చిన సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్ అధికారులు ఈ నెల 6 నుంచి 13వ తేదీ వరకు జిల్లాలో పర్యటించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, పీఎం పోషణ అభియాన్ తదితర పథకాల అమలును క్షేత్ర స్థాయిలో పరిశీలించి అభివృద్ధి పథకాల గురించి కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్ర మంలో నోడల్ ఆఫీసర్ డీఆర్‌డీఏ పీడీ జయ దేవ్ ఆర్య, అధికారులు పాల్గొన్నారు.

దానంపల్లిలో అదనపు కలెక్టర్ పర్యటన

విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

చేర్యాల, ఫిబ్రవరి 13 : ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా మండలంలోని దానంపల్లిలో అదనపు కలెక్టర్ గరిమాఅగ ర్వాల్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన పనులను పరిశీలించారు. మొదటగా డంపింగ్‌షెడ్‌ను సందర్శించి తడి చెత్త ద్వారా తయారు చేస్తున్న ఎరువు, పొడి చెత్త ద్వారా గ్రామ పంచాయతీకి వచ్చిన ఆదాయం గురించి అడిగి తెలుసుకున్నారు. పల్లె ప్రకృతి వనంలో పెంచిన మొక్కలను చూసి సం తోషం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌ను సందర్శించి దాని నిర్వహణ వివ రాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు సంద ర్శించి టెన్త్‌లో ఉత్తమ ప్రతిభ చూపుతున్న కే.వైష్ణవిని అదనపు కలెక్టర్ శాలువాతో అభి నందించారు. అనంతరం అంగన్‌వాడీ కేం ద్రాన్ని సందర్శించి పిల్లలకు అందించే పౌష్టి కాహారం తదితర వాటిపై ఆరా తీశారు. గ్రామ పంచాయతీ పనితీరు పై సంతృప్తిని వ్యక్తం చేయడంతో పాటు గ్రామ ప్రత్యేకాధికారి, ఇన్ చార్జి ఎంపీడీవో ఎండీ మహబూబ్‌అలీ, పంచాయతీ కార్యదర్శి రాజును అభినందిం చారు.కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధి కారి దేవకీదేవి, నియోజకవర్గ ప్రత్యేకాధికారి శ్రీరామ్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ సీహెచ్ గిరిధర్, మిషన్ భగీరథ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అనిల్‌యాదవ్, ఏఈ పి.దివ్య, ఇన్ చార్జి ఎంపీడీవో మహబూబ్‌అలీ, డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున్‌రెడ్డి, ఏపీవో మంజులారెడ్డి, ఎంఈవో మొగుళ్ల నర్సింహా రెడ్డి, హెచ్ఎం ప్రవీణ, ఉపాధ్యాయులు, సీఆర్పీ కనకరాజు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే ప్రశాంతత

దుబ్బాక, ఫిబ్రవరి13: ఆధ్యాత్మిక చింత నతోనే ప్రశాంతత సాధ్యపడుతుందని తొగు ట-రంగంపేట పీఠాధిపతి మాధవానంద సర స్వతి తెలిపారు. దుబ్బాక పట్టణంలోని చేర్వాపూర్‌లో మంగళవారం అనంత పద్మనా భస్వామి దేవాలయం 23వ వార్షికోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ జన్మ కోటి పుణ్యాల ఫలితమన్నారు. ప్రతి ఒక్కరూ ప్రేమ,కరుణ,శాంతితో కొనసాగాల న్నారు. అంబదాసు, పెంటప్ప, శ్రీనివాస్, అర్చకుడు జయరామశర్మ పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి భూంపల్లి విద్యార్థి

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), ఫిబ్ర వరి 13 : అక్బర్‌పేట-భూంపల్లి మండలం లోని భూంపల్లి జడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థి బొమ్మనమైన రమేశ్ షాట్‌పుట్ క్రీడల్లో (అండర్ 16వ విభాగంలో) జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పీఈటీ తోట వెంకట్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు వరకు గుజ రాత్ రాష్ట్రంలో జరిగే షాట్‌పుట్ క్రీడల్లో 19వ జూనియర్ నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ టోర్నమెం ట్‌లో రమేశ్ పాల్గొంటారని తెలిపారు.

క్రీడాకారుడిని అభినందనలు..

షాట్‌పుట్ క్రీడల్లో జాతీయ స్థాయికి ఎంపి కైన క్రీడాకారుడు బొమ్మన రమేశ్‌ను ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అభి నందించారు. ఈ సందర్భంగా క్రీడాకారుడికి రూ.5 వేల నగదు అందజేశారు. కార్యక్రమం లో హెచ్ఎం రాజేందర్, ఉపాధ్యాయులు దయాకర్, భాగ్యమ్మ, భూపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరిపై మట్టి మాఫియా దాడి

కొండపాక, ఫిబ్రవరి 13 : మండలంలోని తిమ్మారెడ్డిపల్లి శివారులో అక్రమంగా మట్టి తరలిస్తుండడంపై వార్తలు రాసినందుకు ఓ విలేకరిపై నిందితులు దాడికి పాల్పడిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. కొండపాక మండలంలో ఓ దినపత్రిక విలేక రిగా పనిచేస్తున్న జప్తి నాచారం గ్రామానికి చెందిన ముస్త్యాల యాదగిరి ఈనెల 4న 'నోట్ల కట్టలవుతున్న మట్టి కుప్పలు' అనే శీర్షి కతో అక్రమ మట్టి తరలింపునకు సంబంధిం చిన వార్తను రాశాడు. తమకు వ్యతిరేకంగా వార్తను రాసిన యాదగిరిని టార్గెట్ చేసిన మట్టి మాఫియా మంగళవారం తిమ్మారెడ్డిపల్లి శివారులో స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహ నంపై వెళ్తున్న యాదగిరిని అడ్డుకుంది. మాపై వ్యతిరేక వార్తలు రాస్తావా, మా వెనుక నాయ కులు, అధికారులు ఉన్నారంటూ బూతులు తిడుతూ విచక్షణా రహితంగా కర్రలు, రాళ్లతో దాడిచేశారు. నడవలేని స్థితికి చేరిన యాదగి రిని ద్విచక్ర వాహనంపై నిర్మానుష్య ప్రదేశా నికి తీసుకువెళ్లి హత్యకు యత్నించారు. స్నేహి తుడి సహాయంతో యాదగిరి తప్పించుకొని తోటి జర్నలిస్టులతో కలిసి కుకునూరుపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. జర్నలిస్టుపై దాడిని టీయూడబ్ల్యూజే సిద్దిపేట జిల్లా అధ్య క్షుడు కలకుంట్ల రంగాచారి తీవ్రంగా ఖండిం చారు. బాధ్యులను చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆయన డిమాండ్ చేశారు.

హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా మల్లికార్జున్

హుస్నాబాద్ టౌన్, ఫిబ్రవరి 13 : పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ పనిచేస్తున్న టి.మల్లికార్జున్‌ను హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా నియమిస్తూ ప్రభు త్వం ఉత్తర్వులు జారీచేసింది. గత ఏడాది జూలైలో సుల్తానాబాద్ నుంచి హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా ఎంఆర్. రాజశేఖర్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. దాదాపు ఆరున్న రనెలలకే ఆయన బదిలీపై వెళ్లడం విశేషం. హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా మల్లికా ర్జున్ బుధవారం బాధ్యతలు స్వీకరిస్తారని మున్సిపల్ వర్గాలు తెలిపాయి.

చైల్డ్ హెల్ప్‌లైన్ 1098పై అవగాహన

సిద్దిపేటరూరల్, ఫిబ్రవరి13: సిద్దిపేట రూరల్ మండలంలోని పెద్దలింగారెడ్డి ఉన్నత పాఠశాలలో బాలల రక్షణ సంరక్షణపై మంగ శవారం అవగాహన నిర్వహించారు. బాలల పరిరక్షణ జిల్లా విభాగం సిబ్బంది కనకరాజు మాట్లాడారు. విద్యార్థులకు చైల్డ్ రైట్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సెల్ఫ్ అవేర్‌నెస్, చైల్డ్ మ్యారేజ్‌తో కలిగే నష్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. చైల్డ్ హెల్ప్‌లైన్ నిర్వ హించే విధులను వివరించారు. ఆపద సమ యంలో టోల్‌ఫ్రీ నంబర్ 1098ను సంప్ర దించాలని కోరారు.

గౌరాయపల్లిలో దొంగల బీభత్సం

నగదు, బంగారం, వెండి ఆభరణాల అపహరణ

కొమురవెల్లి, ఫిబ్రవరి 13 : మండలంలో ని గౌరాయపల్లిలో దొంగలు బీభత్సం సృష్టిం చారు. పోలీసుల వివరాల ప్రకారం ..గ్రామా నికి చెందిన నీల కనకయ్య ఇంట్లో 10 తు లాల బంగారం, నీల భిక్షపతి ఇంట్లో రూ.2. 80 లక్షల నగదు, లక్ష్మి ఇంట్లో తులం బంగా రం, ఆరు తులాల వెండి, రూ.21 వేల నగ దు, బండి మల్లవ్వ ఇంట్లో 25 తులాల వెండి, తులం బంగారం, రూ.4 వేలు నగదు, సన్నపురి రాములవ్వ ఇంట్లో 20 తులాల వెండి పట్టగొలుసులు, రూ.6 వేల నగదు, నరెడ్ల మల్లవ్వ ఇంట్లో రూ.20 వేల నగదును ఎత్తుకెళ్లారు. విషయం తెలుసుకున్న చేర్యాల సీఐ శ్రీను, కొమురవెల్లి ఎస్సై నాగరాజు ఘటనాస్థలానికి చేరుకొని బాధితులతో మాట్లాడి వివరాలు సేకరించారు.